ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 14
సంచిక : 06

పేజీలు : 5 వెల రూ. 2/-

బుధవారం
03 జూన్ 2026

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు - కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన - 'హోర్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత


2 లో

# తెలంగాణ కోటి రత్నాలవీణ

- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం..

వివరాలు 2లో



## కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

- ఆయనతో పాటు మరో పదిమంది మంత్రులకు అవకాశం
- లోక్‌భవన్‌లో సాయంత్రం 4గంటలకు ప్రమాణ కార్యక్రమం
- రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు


2 లో

## నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

- నీ అయ్య జాగీర్ కాదు మిస్టర్ పవన్
- తెలంగాణపై అక్కసు వెళ్లగక్కడమే తెలుసు
- పవన్ మీడియా వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం


2 లో

# జనసేన పుట్టిందే తెలంగాణలో

- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

2 లో



# టాస్కా మల్కాజిగిరి సర్కిల్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా ఎన్. అచ్యుతరావు ఏకగ్రీవ ఎన్నిక



ఏ ఎం న్యూస్, ఓయూ:
టాస్కా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ కమిటీ సభ్యుల సమావేశం బుధవారం మౌలాలిలోని జవహర్ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా శాఖ అధ్యక్షులు రామచంద్ర మూర్తి అధ్యక్షత వహించగా, టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్కా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎన్. చౌదరి, రాష్ట్ర కార్యదర్శి జి. కాశిరెడ్డి, జవహర్ నగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. ముత్యం రెడ్డి, జవహర్ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు సి.హెచ్. నారాయణ పాల్గొని సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్య అతిథి పి. నరసింహారావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టాస్కా సంస్థ అభివృద్ధికి ప్రతి సభ్యుడు తన వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం టాస్కా రాష్ట్ర సహాయ కోశాధికారి ఎం.వి. ప్రేమ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి మల్కాజిగిరి సర్కిల్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో ఎన్. అచ్యుతరావు అధ్యక్షుడిగా, రాందాస్ ఉపాధ్యక్షుడిగా, పి.ఆర్. శివరామ్ ప్రధాన కార్యదర్శిగా, దుర్గాప్రసాద్ ఉప కార్యదర్శిగా, శేషు కుమార్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సత్యనారాయణ, బాల్ రెడ్డి, వి.ఎస్.ఆర్. శర్మ, హంసరాజ్, ఎం. నాగేశ్వరరావు, విష్ణు కుమార్ తదితరులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎన్. అచ్యుతరావు మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం చివరలో డి. వేణుగోపాలరావు వందన సమర్పణ చేయగా, జాతీయ గీతాలాపనతో సమావేశం ముగిసింది.

## బడుగు సతీష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపిన మిత్రులు, బిజెపి పార్టీ నాయకులు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు (వెంకటగిరి యూత్ అండ్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి) బడుగు సతీష్ జన్మదినం సోమవారం(1/6/2026). వారి జన్మదిన వేడుకలను వెంకటగిరి( జూబ్లీహిల్స్ నియోజకవర్గం) నుండి హైలం కాలనీ వెళ్లే ప్రధాన దారిలో ఉన్న వినాయక చౌక్ వద్ద ఘనంగా జరిపారు వారి మిత్రులు, అభిమానులు. ఈ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన మిత్రులైన జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు బరిగల జ్ఞానేశ్వర్, పులి రామ్మోహన్ (సీనియర్ నాయకులు) లు కలిసి ప్రత్యేక కేకు ను తీసుకుని వచ్చి, శాలువాతో ఘనంగా సంబంధించి, బడుగు సతీష్ చేత కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు లో దొడ్ల గణేష్, సందీప్, రవి తాత, కొండా శ్రీనివాస్, నాగార్జున, గోపాల్, డిసిపి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బడుగు సతీష్ మాట్లాడుతూ హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చరవాణి ( ఫోన్ )ద్వారా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని , ఈరోజు మిత్రుల, అభిమానుల, బిజెపి పార్టీ సీనియర్ నాయకుల, కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్న ఈ పుట్టినరోజు వేడుక నాకు గుర్తుండే రోజు అని, స్వయంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నా పుట్టిన రోజున గుర్తుంచుకొని నాకు ఫోన్ చేయటం నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు అని అన్నారు.

## బౌద్ధనగర్ డివిజన్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### - ఘనంగా జెండా ఆవిష్కరణ

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్‌లో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్ డివిజన్ నాయకులతో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల కీర్తి హర్షకిరణ్ మాట్లాడుతూ, నేడు మనం చూస్తున్న తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరవీరుల త్యాగఫలమని, వారి బలిదానాలను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, పార్లమెంట్‌లో దేశం దృష్టిని తెలంగాణ వైపు మళ్లించేలా ప్రసంగించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన దివంగత సుష్మా స్వరాజ్ గారి చారిత్రాత్మక సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఆమెను ప్రేమగా "తెలంగాణ చిన్నమ్మ"గా స్మరించుకుంటారని, ఆమె చేసిన కృషిని ఈ తెలంగాణ గడ్డ ఎన్నటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయాదత్తు, హనుమంతు ముదిరాజ్, కొమ్రయ్య, మూల అరవింద్, శ్యామ్ రాజ్, వనమాల శ్రీనివాస్, భిక్షపతి, సాయి ముదిరాజ్, యాదమ్మ, బాలయ్య, క్రాంతి, సతీష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమ సమాజ స్థాపన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది: బండి రమేష్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమసమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బోయినపల్లి బాలానగర్ మూసాపేట అల్లాపూర్ లలో ఆయన ముఖ్యఅతిథిగా పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచు కోవడం దాచుకోవటం తరహాలో పాలన సాగిందని రమేష్ ధ్వజమెత్తారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందాలని అభివృద్ధి సంక్షేమమే ప్రధాన అజెండాగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక గ్రూపుల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ఉద్దేశంతో పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు బస్సుల కేటాయింపు చేస్తున్నామన్నారు. ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. సన్న బియ్యం ఇవ్వడం ద్వారా నాణ్యమైన ఆహారం అందజేస్తున్నామన్నా రూ. విదేశీ పెట్టుబడులు తేవడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళాఅధ్యక్షురాలు, డివిజన్‌మహిళా అధ్యక్షురాలు, యూత్‌కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన అన్నదమ్ములకు మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఘన సన్మానం..

ఏ ఎం న్యూస్, పటాన్చెరు :



ఫిబ్రవరి 2, 2026న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన బృహత్తర కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొని ఒక గంటపాటు నిరంతరాయంగా కీబోర్డ్ వాయిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపికయ్యారు. అటువంటి ప్రముఖ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన వారిలో సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గ నూతనంగా జిహెచ్ఎంసిలో కలిసిన తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు డబల్ బెడ్ రూమ్ (కెసిఆర్ నగర్ )ఫేస్ 2 లోని 106 బ్లాక్ నివాసులు అల్లపర్తి అనిల్ కుమార్ , అల్లపర్తి కరుణ దంపతుల కుమారులు అల్లపర్తి అభిషేక్ , అల్లపర్తి మన్నా అర్చన్‌లను అభినందించారు తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ . ఇద్దరు అన్నదమ్ముల కు శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లూరి భరత్ మాట్లాడుతూ "మన ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు అంతర్జాతీయ స్థాయిలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం మన అందరికీ, ముఖ్యంగా నియోజకవర్గానికి ఎంతో గర్వకారణం. ఎంతో కఠినమైన సాధనతో ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకున్న అభిషేక్, మన్నా అర్చన్‌ల విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది" అని కొనియాడారు. భవిష్యత్తులో ఈ అన్నదమ్ములు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ అద్భుత విజయంతో కొల్లూరు, తెల్లాపూర్ ప్రాంత నివాసులు, స్థానికులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభిషేక్ అర్చన్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు భరత్ కి ముఖ్యుడు, అందరినీ కలుపుకొని పోయే అంతపురం కమలాకర్ పాల్గొన్నారు.

## 2028లో బహుజన ముఖ్యమంత్రి సాధనే లక్ష్యం

### - ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

ఏ ఎం న్యూస్ ఓయూ:



తెలంగాణలో బహుజనులకు రాజకీయ అధికారం దక్కాలంటే బహుజన ముఖ్యమంత్రి పదవి సాధించాల్సిన అవసరం ఉందని ఆర్‌పీఐ (భీమ్‌రావ్ అంబేద్కర్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తార్నాకలోని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాజకీయ కూటమి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్‌రావ్ అంబేద్కర్) ప్రధాన లక్ష్యం 2028 నాటికి బహుజన ముఖ్యమంత్రిని సాధించడమేనని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్దాల పాటు ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా కొనసాగారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పరిమిత వర్గాలకే అధికారం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం, పాలనా అధికారం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్య సాధన కోసం రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంస్థలను కలుపుకొని విస్తృత ఐక్య వేదికను నిర్మించి రాజకీయ పోరాటం చేపడతామని తెలిపారు. బహుజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం రావాలంటే వారికి రాజ్యాధికారం అవసరమని, ఆ దిశగా 2028 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకొని తమ కూటమి కార్యాచరణ కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి డాక్టర్ చంద్రకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, ప్రధాన కార్యదర్శి తొంట బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు కావేరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏజాజ్ హుస్సేని పాల్గొన్నారు.

## వివేకానంద నగర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



శేరిలింగంపల్లి డివిజన్లలోనీ మాధవరం నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి జాతీయ జెండాను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ, మాజీ ఎమ్మెల్యే జయంతి వేడుకలో పాల్గొన్న అడ్వకేట్ నవీన్ పోగుల..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ మాగంటి సునీత గోపీనాథ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు అడ్వకేట్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోగుల నవీన్. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక, స్వర్గీయ మాగంటి గోపీనాథ్ జయంతి ఒకటే రోజు కావడం విశేషం. మాజీ ఎమ్మెల్యే కీ.శే.మాగంటి గోపీనాథ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి వారి సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ తో మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ జూబ్లీ నియోజకవర్గంలో ప్రజలకు చేసిన సేవలను ,వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సల్ల శ్రీనివాస్ యాదవ్, అమ్మాజీ, నాగరాజు, ప్రసాద్ చౌదరి, శ్రవణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలో ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని అంబేద్కర్ విగ్రహం, ప్రొ.జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హెచ్ఎంటి శతవాహన కాలనీ వద్ద, శుభాష్ చంద్రబోస్ కాలనీ వద్ద, వాంబే కాలనీ వద్ద జెండా వందనం చేసి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తెలంగాణరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించినఅమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమ కారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళలు, కాలనీలవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట:



తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం ఐన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి కొండ పై వేద పండితులు.అతిథి గృహము వద్ద, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రిలో జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించిన ఆలయ ఈవో భవానీ శంకర్ డీఈవో నవీన్ కుమార్. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు, యాదగిరిగుట్టలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ ఆఫీసు ముందు జాతీయ జెండా ఎగురవేత.ప్రజా ప్రతినిధులు. ఆలయ సిబ్బంది. టీ జీ ఎస్పీఎఫ్ ఆర్ ఐ శేషగిరిరావు,ఎస్సై రవికుమార్. ఏ ఎస్ ఐ. శ్రీనివాస్ రెడ్డి . రాజయ్య. కనకయ్య. నాగేశ్వరరావు. మాణిక్ ప్రభు. ఏ ఎస్ ఐ లు పాల్గొన్నారు

## ఎబివిపి ఓయూ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జెండ ఆవిష్కరణ

ఏ ఎం న్యూస్ ఓయూ:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ కమల్ సురేష్ పాల్గొని జెండ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ సస్యశ్యామల యాత్ర నా రక్తం - నా తెలంగాణ తెలంగాణ మహా పాదయాత్ర తెలంగాణ విద్యార్థి రణభేరి వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో, యువతలో, సకల జనుల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలించి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎబివిపి కీలక పాత్ర పోషించింది అనరు.తొలి దశ తెలంగాణ ఉద్యమం నుండి మలి దశ ఉద్యమం వరకు తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఎబివిపి ముందువరుసలో నిలిచి పోరాటం చేసింది. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో అనేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ భావజాలాన్ని బలోపేతం చేసింది.తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు, విద్యార్థి యువత పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం అవతరించింది అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ నిర్మాణం కోసం నేటి విద్యార్థి సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు, సిటీ జాయింట్ సెక్రటరీ దినేష్, ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి మోక్షిత్, శివ, వంశీ,మోహన్ బాబు, భాస్కర్,శ్రీకర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారుల పోరాటం ప్రశంసనీయం

## - జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
కూకట్పల్లి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మంగళవారం కెపిహెచ్బి కాలనీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎన్నో దశాబ్దాల ప్రజా పోరాటాల ఫలితమని, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు వివిధ ప్రజా సంఘాలు చేసిన త్యాగాలు, ఉద్యమాలు, నిరాహార దీక్షలు, ఆందోళనల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు రక్షణ అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా పాలన సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, సామాజిక న్యాయం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి ధనుష్..!?



తమిళనాడులో సినిమా రంగానికి, రాజకీయాలకు దశాబ్దాల కాలంగా విడదీయరాని బంధం ఉంది. ఎంజీఆర్, జయలలిత, విజయ్‌కాంత్ నుంచి నిన్నటి దళపతి విజయ్ వరకు ఎంతోమంది సినీ తారలు ప్రజా క్షేత్రంలోకి వచ్చి నాయకులుగా రాణించారు. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ హీరో, జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ కూడా భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా అనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. ఇటీవల విజయ్ 'తమిళగ వెట్రి కజగం' పార్టీని స్థాపించి 2026 అసెంబ్లీ ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన ఈ తరుణంలో, ధనుష్ పొలిటికల్ ఎంట్రీపై ఆయన తండ్రి, ప్రముఖ సీనియర్ దర్శకుడు కస్తూరి రాజా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. చెన్నైలో జరిగిన ఒక సాంస్కృతిక కార్యక్ర మంలో పాల్గొన్న కస్తూరి రాజాకు, ధనుష్ రాజకీయ ప్రవేశంపై ఎదురైన ప్రశ్నకు ఆయన ఎంతో వ్యూహాత్మకంగా సమాధాన మిచ్చారు. ఒకప్పుడు తమిళనాడు రాజకీయ దిగ్గజం కరుణానిధి జీవించిన గోపాలపురం, నేటి ముఖ్యమంత్రికి సంబంధించిన పోయస్ గార్డెన్ ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.. ప్రజాస్వా మ్యంలో రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చునని, అది వారి వ్యక్తిగత ఇష్టమని పేర్కొన్నారు. తనకు వయసు అయిపోయింది కాబట్టి తాను రానని, కానీ భవిష్యత్తులో తన కొడుకులు ధనుష్, సెల్వరా ఘవన్ లేదా తన మనవళ్లు కూడా రాజకీయాల్లోకి అడుగు పెట్టవచ్చని స్పష్టం చేస్తూ ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా కస్తూరి రాజా తన పాత రోజులను గుర్తు చేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.ఒకప్పుడు తేని జిల్లా నుంచి బతుకుదెరువు కోసం చెన్నై వచ్చేటప్పుడు తన చేతిలో కనీసం రూ. 50 కూడా లేవని, 19 ఏళ్ల వయసులోనే వివాహం జరగ్గా భార్య విజయలక్ష్మి ఇచ్చిన ప్రోత్సాహంతోనే దర్శకుడిగా నిలదొక్కుకున్నానని చెప్పారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా మార్చిన చిత్రం ధనుష్ మొదటి సినిమా 'తుళ్లువదో ఇళమై' అని పేర్కొన్నారు. కెమికల్ ఇంజినీ రింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన తన పెద్ద కొడుకు సెల్వరాఘవన్ 'కాదల్ కొండేన్' చిత్రంతో అద్భుతమైన దర్శకుడిగా మారాడని, అలాగే తన ఇద్దరు కుమార్తెలు కార్తీక, విమల గీత ప్రస్తుతం చెన్నైలో ప్రముఖ డాక్టర్లుగా సమాజానికి సేవలు అందిస్తున్నారని ఆయన గర్వంగా వెల్లడించారు. ఇక ధనుష్ విషయానికి వస్తే.. కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, గాయకుడిగా, నిర్మాతగా తిరుగులేని క్రేజ్ సొంతం చేసుకున్న ఆయన, చాలా కాలంగా తన అధికారిక అభి మాన సంఘాల ద్వారా తమిళనాడు వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా దానం, వరదల సమయంలో సహాయక చర్యలు, తన పుట్టి నరోజు సందర్భాల్లో నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ లాంటి సామాజిక కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చేస్తు న్నారు. ఈ గ్రౌండ్ వర్క్ అంతా భవిష్యత్తు పొలిటికల్ ఎంట్రీ కోసమేననే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తు న్నాయి. ప్రస్తుతం ధనుష్ కోలీవుడ్‌లోనే మోస్ట్ డిమాండ్ ఉన్న టాప్ స్టార్స్‌లో ఒకరిగా కొనసాగుతున్నారు. ఇటీవల 'సార్', 'రాయన్' వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద తన మార్కెట్ స్టామి నాను నిరూపించుకున్న ఆయన, ఇటీవలి కాలంలో 'కుబేర' సినిమాతో పాటు 'ఇడ్లీ కడై', 'కర' సినిమాలు చేశారు. ఇప్పుడు తన ప్రాజెక్ట్‌తో ఎంతో బిజీగా ఉన్నారు. ఇటు సినిమాలతో బాక్సాఫీస్ సామ్రాజ్యాన్ని ఏలుతూనే, అటు సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్న ధనుష్, భవిష్యత్తులో నిజంగానే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి తండ్రి మాటలను నిజం చేస్తారేమో చూడాలి.

## దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?



సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్టుల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది.దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు. అయితే, ఈ వివాదంపై తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు కొత్త మలుపు తిప్పాయి.'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె టాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. తెలుగు సినిమా సెట్స్‌లో సమయపాలనకు చాలా ప్రాధాన్యత ఇస్తారని, పనిగంటలను చాలా క్రమబద్ధంగా ప్లాన్ చేస్తారని ఆమె వెల్లడించింది. నటీనటులతో పాటు టెక్నీషియన్ల సంక్షేమాన్ని కూడా ఇక్కడ ఎంతో గౌరవిస్తారని పేర్కొంది. జాన్వీ మాటల్లో చెప్పాలంటే.. టాలీవుడ్‌లో లంచ్ బ్రేక్ అనేది కేవలం పేరుకే ఉండదట. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భోజనం చేసి, కాసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక సమయం కేటాయిస్తారట. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొనడం వల్ల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. అంతేకాకుండా దేవర, పెద్ది సినిమాల షూటింగ్ సమయంలో తాను రోజుకు 9 గంటలకు మించి ఎప్పుడూ పని చేయలేదని స్పష్టం చేసింది.

## మ్యాజికల్ మే అంటూ త్రిష పోస్ట్..



స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను, ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప కాదు.. 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు 40 ఏళ్ల ప్రాయాన్ని చూసి భయపడకుండా, ఆ వయసు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అనే వ్యాఖ్యను కూడా జత చేశారు. దీంతో అది చూసిన వారంతా విజయ్ సీఎం అవ్వడంతో మ్యాజికల్ మే అని క్యాప్షన్ పెట్టారని చర్చించుకుంటున్నారు. వీరి రిలేషన్‌పై ఈ పోస్ట్‌తో హింట్ ఇచ్చారని అంటున్నారు.

# కొత్త మలుపు టీజర్ రిలీజ్





ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు'. జూన్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి ఆర్థ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ--మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్--భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. "ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఇది అతనికి రెండో సినిమా. దర్శకుడు శివ ప్రేక్షకులకు వినోదాన్ని పంచే కథను తీసుకొచ్చారు. మైత్రి సంస్థ ఈ చిత్రానికి అండగా నిల వడం గర్వకారణం" అని సునీత అన్నారు. సీనియర్ నటుడు భానుచందర్ మాట్లాడుతూ, "టీజర్ చాలా బాగుంది. హీరో, హీరోయిన్ ఇద్దరూ ఆకట్టుకున్నారు. ఈచిన్న సినిమానుప్రేక్షకులు పెద్దవిజయంగా నిలబెట్టాలి" అన్నారు. నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ, "ఇది నాకు తొలి సినిమా. మా దర్శకుడికి తొలి చిత్రం. హీరోయిన్‌కు తొలి సినిమా. హీరో ఆకాష్‌కు రెండో సినిమా. పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి" అని తెలిపారు. హీరో ఆకాష్ మాట్లాడుతూ, "ఈ చిత్రానికి మంచి కథ అందించిన దర్శకుడికి కృతజ్ఞతలు. మైత్రి మూవీస్ వంటి సంస్థ మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. మా అమ్మ సునీతతో పాటు చిత్ర యూనిట్ అందరికీ ధన్యవాదాలు" అన్నారు. హీరోయిన్ భైరవి ఆర్థ్యా మాట్లాడుతూ, "నా కెరీర్‌లో 'కొత్త మలుపు' చాలా ప్రత్యేకమైన చిత్రం. ప్రేమ, సస్పెన్స్, హాస్యం కలగలిపిన ఈ కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. ఆకాష్‌తో నా జోడీ, బావ--మరదళ్ల పాత్రలు ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తాయి" అని చెప్పారు.

## Mana Cinemalu

### 'పెద్ది' కథ పడి లేచిన మనిషిది: బుచ్చిబాబు

పెద్ది కౌంట్ డౌన్ స్టార్ట్..



దర్శకుడు బుచ్చిబాబు 'పెద్ది' గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం ఒక ఆటగాడి కథ కాదని, చుట్టూ ఉన్నవారిని మార్చే కథ అని తెలిపారు. అలాగే ఇది పడి లేచిన మనిషి కథ అంటూ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఐదేళ్ల గ్యాప్ తీసుకున్నానని, రామ్ చరణ్ తన కథను ఎలాంటి మార్పులు లేకుండా అంగీకరించడం గొప్ప విషయమని ఎమోషనల్ అయ్యారు. సినిమా అవుట్‌పుట్‌పై నమ్మకం వ్యక్తం చేస్తూ, తాను 100 సార్లు చూసినా చివరి 40-50 నిమిషాలు ఎమోషనల్ అవుతానని చెప్పారు.

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ 'పెద్ది' ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి ఒక రేంజ్‌లో జరిగింది. సినిమా రిలీజ్‌కు కేవలం 48 గంటల ముందే ఫ్యాన్స్ సందడితో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, ఏఆర్ రెహమాన్ ఒకే వేదికపై మెరవడంతో సోషల్ మీడియాలో ఈ సినిమా టాప్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. ఫ్యాన్స్ తాకిడి ఏ స్థాయిలో ఉందంటే.. సెక్యూరిటీని కంట్రోల్ చేయడం పోలీసులకు తలకు మించిన భారమైంది. తమ ఫేవరెట్ స్టార్స్‌ను చూసేందుకు వేరే రాష్ట్రాల నుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. ఈ జోష్ చూస్తుంటే జూన్ 4న థియేటర్లలో రికార్డు స్థాయి ఓపెనింగ్స్ ఖాయమనిపిస్తోంది. అన్ని ఏరియాల్లోనూ సినిమాకు భారీ ఆక్యుపెన్సీ ఉంటుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈవెంట్‌లో రామ్ చరణ్ చాలా కాన్ఫిడెంట్‌గా కనిపించారు. టెక్నికల్ టీమ్ పనితీరును మెచ్చుకుంటూనే, తన క్యారెక్టర్ మరియు కథలోని ఎమోషన్ గురించి గొప్పగా చెప్పారు. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక 'సినిమాటిక్ ఫీస్ట్'లా ఉంటుందని ఆయన ఇచ్చిన హామీ ఫ్యాన్స్‌లో అంచనాలను అమాంతం పెంచేసింది. సినిమాకు గ్లోబల్ మ్యూజికల్ టచ్ ఇచ్చినందుకు ఏఆర్ రెహమాన్‌కు చరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన గ్రేస్‌ఫుల్ లుక్స్‌తో జాన్వీ కపూర్ అందరి మనసు గెలుచుకుంది. స్టేజ్‌పై ఆమె చేసిన డ్యాన్స్ వీడియోలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో క్షణాల్లో వైరల్ అయ్యాయి. ఇక ఏఆర్ రెహమాన్ తన లైవ్ పర్ఫార్మెన్స్‌తో ఆడియన్స్‌ను మంత్రముగ్ధులను చేశారు. ఈ సినిమాకు రెహమాన్ మ్యూజిక్ మెయిన్ హైలైట్‌గా నిలవడమే కాకుండా, ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషించనుంది.

### బోయపాటి శ్రీను, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా!



దర్శకుడు బోయపాటి శ్రీను, వెంకటేష్‌తో కలిసి కొత్త సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'తులసి' సినిమా సూపర్ హిట్ అయింది. ప్రస్తుతం వెంకటేష్ త్రివిక్రమ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు పూర్తయిన తర్వాత బోయపాటితో సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోయపాటి శ్రీను తన కెరీర్‌లో భారీ విజయాన్ని సాధించి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.